(కథ)



# అమ్మో...మళ్ళీపెళ్ళా...

- సువర్చలాజ్యోతి

ఆనందంతో ముఖం చేటంత చేసుకొని గదిలోకి అడుగుపెట్టిన శ్రీవారి ఆనందానికి ' కారణమేమిటా' అని ఆరాతీసాను. సమాధానం గా చేతిలో వున్న శుభలేఖని నా ముఖంముందు ఆడిస్తూ "శుభలేఖోయ్" అని నా చేతిలో పెట్టారు. తీసి చదవబోయే లోపే "అదేనోయ్. మా పిన్ని గారమ్మాయి శ్యామలలేదూ.. దానికి ''అంటూ వివరాలు కూడా చెప్పేశారు.

అదిరిపడ్డాను ఆ మాటలకి ఆ అమ్మాయి విషయంవస్తే చాలు ఎక్కడికోవెళ్ళిపోతారు ఆయన. ఏదో ఒక సంఘటన్ని "ఫ్లాష్‌బ్యాక్"లోంచి బయటకు లాక్కువస్తారు. సాగదీసి సాగదీసి ఓ గంట సేపు విన్పిస్తారు. అదీ నాభయం. పాపం, ఆయనకు ఆ అమ్మాయంటే ఎంతోయిష్టం. స్వంత తోబుట్టువు లెవరూ లేక పోవడంతోఆమెనే స్వంత చెల్లెల్లా చూసుకుంటారు. మరి ఆ అమ్మాయి పెళ్ళంటే ఎగిరి గంతెయ్యడా మరి!

చెప్పొద్దూ... నాకు సంతోషంగానే అన్పించింది. మాపెళ్ళయిన తర్వాత ఇద్దరమూ కల్సి ఎక్కడికీ వెళ్ళిందిలేదు. ఓ ప్రక్క వుత్సాహంగా వున్నా మరో పక్కభయంగానూవుంది. ఆ పల్లెటూరు వెళ్ళాలంటే! అదీకాక అక్కడ నాకు పరిచయస్తులెవరూలేరు. అయినా వెళ్ళడమూ తప్పదు. పెళ్ళి మరో రెండురోజులుందనగానే మావారి ప్రయాణ సంరంభం మొదలయింది. ఆఫీసుకి రెండురోజులు శెలవు పెట్టేశానన్నారు. టిక్కెట్స్‌రిజర్వేషన్ చేయించారు. గిఫ్ట్ కొనడం ఓ ప్రహసనమే అయ్యింది... తిరగని దుకాణంలేదు. చూడని 'ఆర్టికల్' లేదు. ఇది బాగా లేదని అది, అది బాగాలేదని ఇది. అసలీ కొట్లోనే ఏమీ బాగా లేదంటూ మరోకొట్టుకి బజారు బజారంతా త్రిప్పి బేజా రెత్తించారు నన్ను. ఆ ప్రహసనం ముగిసిందంటే బట్టలు సర్దడు కార్యక్రమం మరింత హడావిడి పెట్టించారు. ఏ డ్రస్సూ నచ్చదు. 'పోనీక్రొత్తవి కొనుక్కోండీ అంటే "ఇప్పుడెందుకులే..." అంటారు. "చుడీదార్సు వద్దు చీరలేపెట్టుకోనువ్వు." అంటారు. కాస్సేపాగి ''పోన్లే... ఇప్పుడు పల్లెటూళ్ళలోనూ పంజాబీ డ్రస్సులు కడ్తున్నారు. నీకునచ్చిన డ్రెస్సులు తెచ్చుకో" అంటారు.

అన్ని కార్యక్రమాలూ సజావుగాసాగి

మా పిన్నత్తగారి ఊరు బయల్దేరాము అనుకున్నట్టుగానే రైలుదిగిన తర్వాత చేయ వలసిన బస్సు ప్రయాణం నరక యాత్రగానే సాగింది. అసలే మేనెలేమో ఎండలు మండి పోతున్నాయి. ఆ ఊరికి ఉద యంపూట ఒకటి. సాయంత్రం పూట ఒకటి. రెండేబస్సులు. వేము సాయంం త్రవు బస్సువేళకి బస్టాపుచేరుకున్నాం. అయిదు గంటలకు రావలసిన బస్సు ఆరుదాటుతున్నా అజాపజాలేదు. అడగడానికి అక్కడ కంట్రోలర్ ఎవరూ లేదు. "ఆర్టీసీ అంటే తెలీని దెవ్వరికండీ! రాదు..తెలీదు... చెప్పలేం... ఈ మాటలు చెప్పడానికి కంట్రోలరు కావాల్టండీ జీతం నష్టంకాకపోతేనూ..'' ఎవరో అన్నారు నామాటలువిని అదీ నిజమేనన్పించిది. సాయంత్రమయినా ఎండ తీవ్రత తగ్గలేదు. వేడి గాలులు వీస్తునే వున్నాయి. అంతలో ఒక్కసారిగా కలకలం రేగింది. బస్టాపులో ఏమిటా"... అని చూస్తూ వుండగా దూరంనుంచి ఆర్టీసీవారి ఎర్రబస్సు దుమ్మురేపుకుంటూ వస్తోంది నిండుచూలాలులాగా "హమ్మయ్య" అనుకుంటూ లగేజి పుచ్చుకొని యుద్ధానికి సన్నద్ధమయ్యే సైనికుల్లా అలర్ట్ అయ్యాము.బస్సు ఆగడమే తరువాయి, దిగేవాళ్ళు దిగారో లేదో.... తొక్కుకుంటూ.. తోసుకుంటూ బస్సులోకి వచ్చిపడ్డాము.కండక్టర్ రైట్ చెప్పడంతో బయల్దేరిన బస్సు ఊరిపొలిమేరల్లోకి వచ్చిందో లేదో ఆగిపోయింది. ఎవరో అరిచారు ఆ గుమ్మం కాడోళ్ళుకాస్త దిగండి. కండక్టరుటిక్కెట్లు కొట్టేదాకా బండికదల్దు'' అని. ఒకటే ఉక్కపోత గాలి రావడంలేదు. యుద్ధరంగంలో ఆరితేరిన యోధుడిలా జనాన్ని.. జనంచేతుల్లోనూ.. చుట్టుప్రక్కల వున్న మూటల్ని...గంపల్ని ఛేదించుకుం టూ టిక్కెట్లు జారీ చేస్తున్నాడు కండక్టరు. అతడి కార్యక్రమం ముగిసందన్నట్టుగా చేతిలో వున్న టికెట్ పంచర్‌తో టాపుమీద కొట్టాడు రైట్‌రైట్ అంటూ.

> **మర్రిచెన్నారెడ్డి**
>
> 13జనవరి1919న రంగారెడ్డిజిల్లా మంగళారం గ్రామంలో చెన్నారెడ్డి జన్మించారు. విజయవాడ నుంచి "హైదరాబాదు" అనే పత్రికను నడిపారు. 1967లో కేంద్ర ఉక్కుశాఖా మంత్రిగా, 1974 - 77మధ్య ఉత్తర ప్రదేశ్ గవర్నర్‌గా,1978,89లోరాష్ట్ర ముఖ్య మంత్రిగా వున్నారు. ఈయన ముఖ్య మంత్రాగా ఉన్నప్పుడు "ఊరూరికీ బస్సు,సెట్‌విన్" లాంటి పథకాలను ప్రవేశపెట్టారు. ఈయన 2 డిశంబర్ 1996న మరణించారు.

నెలలునిండిన గర్భవతిలా నడక సాగించింది బస్సు. పదినిమిషాలు పోవడం మరి కాస్సేపు ఆగడం పోవడం.. ఆగడం... పల్లెటూళ్ళ మీదుగా పోతుందేమో ఎవరిని వారే తమ ఇళ్ళముందే బస్సుని ఆపించు కుంటున్నారు. "ప్రయాణీకులు కోరిన చోట ఆపిదింపవలెన'న్న ఆర్టీసీవారి 'స్లోగన్'ని ఆధారం చేసుకొని అధికార యుతంగా! రాత్రి తొమ్మిది గంటలవుతుండగా మా గమ్యం చేరుకున్నాం. పెళ్ళివారింటికంటే శ్రమపడి వెతకనవసరం లేకుండానే తీసుకువచ్చాడు రిక్షావాడు. ఇంటిముందు రిక్షాదిగామో లేదో "మురళీ అన్నయ్యా, పెళ్ళాం వచ్చారోయ్" అంటూ ఓ పన్నెండేళ్ళ అమ్మాయి పరుగున వచ్చి ఆయన చెయ్యి పట్టుకొని లాక్కుపోయింది. బస్సు ప్రయాణం. ఆపైరిక్షాలో వచ్చామేమో.. ఒళ్ళుహూనమై కుతకుతలాడిపోతోంది మనసు. రిక్షా దిగీదిగగానే మేనర్సు లేకుండా ఇలా... "ఛ మురళీ అన్నయ్యా, పెళ్ళాంట. నాకూ ఓ పేరేడ్చిందిగా!" అమ్మగోరూ.. డబ్బులిప్పించడమ్మా" "అన్నరిక్షావాడి మాటలకి ఉలికిపడి ఈ లోకంలోకి వచ్చాను. పర్సులోనుండి ఓ పదికాగితంతీసి వాడిచేతిలో పెట్టాను. "చిల్లరి లేదమ్మగోరూ" "అంటున్నవాడి మాటలు పట్టించుకోకుండా రిక్షా లోంచి సూట్‌కేసు తీసుకొని వాళ్ళ వెనకే వెళ్ళాను.

పెద్ద ఎత్తరుగుల ఇల్లు. పాతకాలపు మండువాలోగిలి. చుట్టూ ఎత్తయిన ప్రహరీగోడలు. కళ్యాణమండపాల్లా ప్రహరీలోపల విశాలమైన ఖాళీస్థలం. ఆవరణంతా దీపతోరణాలతో నింపేసారు.ఓ ప్రక్కగా భోజనాలు కానిస్తు న్నారు.మరోపక్క ముత్యాల కళ్యాణ మండపంసిద్ధం చేసి చక్కగాకుర్చీలు సర్దివుంచారు. పిల్లలు అల్లరి

గా ఆ కుర్చీల్లో ఆటలాడుతున్నారు. అరుగులమీద జోరుగా సాగిపోతోంది చతుర్ముఖపారాయణం రెండుమూడు బ్యాచ్‌లుగా! ఆయనను చూసిన ఆ పేకాట రాయుళ్ళు "రా..రా మురళీ ఏమిటి ఇంత లేటు అసలే హేండ్సు తక్కువై మేమేడుస్తుంటే.." అంటూపలక రింపులు, ఆహ్వానాలూ చేసేసారు కానీ ఆటలోనుండిలేచే ప్రయత్నం ఎవరూ చేయలేదు. "ఆ చాల్చాలు! మీరు చెడిందే కాకుండా మావాణ్ణికూడా చెడకొడతారా. మీ ఏడుపేదో మీరు కానివ్వండి" అంటూ ఓ నడివయసామెముందుకొచ్చి "రా.రా. తమ్ముడూ!" అంటూ ఆయన్ని లోపలికి తీసుకువెళ్ళింది వెనకనే వెళ్తున్ననన్ను పట్టించుకోకుండా."ఛ.వెధవ సంతని.వెధవసంత అందుకె అన్నారు పెళ్ళాంతో పెళ్ళికి పిల్లల్తో తీర్థయాత్రలకు వెళ్ళకూడదని గొణుకున్నాడు ఆవిడగారి భర్త శిఖామణి కాబోలు!

మందువాలో గుంపులుగా కూర్చుని కబుర్లాడుకుంటున్నారు. నవ్వులతోనూ.. మాటలతోనూ గందరగోళంగా వుంది. అంతా అందరూ ఆయన్ని పలకరించేవారే. ఆయనతో కబుర్లాడేవారే. మర్యాదకైనానన్ను పలుకరించేవాళ్ళె కరువయ్యారు. ఏదో మొక్కుబడికి నవ్వడమో. మీఆవిడా "నీ పెళ్ళామా అంటారే తప్ప అభిమానంతోమాట్లాడిందిలేదు. "ఏరా అబ్బాయ్.. ఇదేనా రావడంరెండు రోజులు ముందుగా వస్తావనుకున్నాను. ఇప్పుడారావడం. "నిష్టూ రమాడుతున్నారు వాళ్ళబాబయ్య "రావాలనె అనుకున్నాను బాబాయ్. శలవు కుదరలేదు "సంజాయిషీ ఇచ్చుకుంటున్నారు ఆయన. ఇంతలోనేను వెళ్ళాను వాళ్ళ దగ్గరకి"అరె... మాకోడలు పిల్లకదూ! ఏమ్మాబాగున్నావా!" ఎంతో ఆప్యాయంగా అడిగారు ఆయన. వడగాడ్పులో.. చల్లని మలయమారుతంలా అన్పించింది ఆ పలకరింపు. నేను సమాధానం చెప్పేలోపునే "అమ్మాయ్"నువ్వు మా మురళీ పెళ్ళానివి కదూ. "అన్నమాటలువిన్పించి వెనక్కి తిరిగాను. మా వారి పిన్నిగారు. "ఎప్పుడో మీ పెళ్ళిలోచూసాను. బాగున్నావా అమ్మా!" అంటూ దగ్గరగా వచ్చారు ఆవిడ. "బాగున్నానండీ.."అంటూ తల ఊపాను. కానీ మనసులో మాత్రం కలుక్కుమంది..."మురళి పెళ్ళానివా" అనడం! కనీసం ఒక్కళ్ళుకూడా "రాధవికదూ.." అనలేదు. "ఎప్పుడనగా బయల్దేరారో... స్నానాలు కానివ్వండి. భోజనం చేద్దురుగాని.. "అంటూ ఎవరో పిలుస్తే అటువెళ్ళారు ఆవిడ. ఈలోపు ఆయన్ని ఇందాకటి అమ్మాయే "అన్నయ్యా" నిన్ను అక్క పిలుస్తోంది. "అంటూ మళ్ళీ లాక్కుపోయింది.

నాకు ఒళ్ళుమండిపోయింది. ఎవ్వరూ తెలియనిచోట..నన్నసలు పట్టించుకోని ఆయన మీద కోపం పెల్లుబికింది. అయినా చేసేదేముంది గనక కాస్త సంభాళించుకొని సూట్‌కేస్ తో లోపలికి వెళ్ళాను. ఇంతలో ఎవరో అన్నారు "సూట్‌కేస్ ఆ గదిలో పెట్టుకోండి. స్నానం చేస్తే బాత్ రూం ప్రక్కనే వుంది." అంటూ చూపించారు. "హమ్మయ్య!" అనుకొని ఆగదిలోకి వెళ్ళి సూట్‌కేస్ తెరవబోతుండగా ఓ పదిహేనేళ్ళ అమ్మాయి లోపలికి వచ్చింది చేతిలో టీగ్లాస్ తో "మురళీగారి పెళ్ళాం మీరేనా" అంటూ అంతే ఒక్కసారిగా గయ్యిమన్నాదు 'ఆ..అయితే ఏంటిట" అని పాపం బిత్తరపో యింది ఆ అమ్మాయి. "ఆంటీ మీకు టీ ఇచ్చి రమ్మన్నారు" అంటూ టీగ్లాన్‌నా చేతిలో పెట్టి బయటకు వరుగెత్తింది. ఆపిల్లపాటు చూసే సరికి కోపం కాస్తా పోయి నవ్వొచ్చింది. "థేంక్‌గాడ్" అనుకుంటూ వేడివేడిగా ఉన్న ఆ టీ త్రాగాను. కాస్త బడలిక తగ్గినట్టన్పించింది. సూట్‌కేస్ తెరిచి బట్టలు తీసుకొని 'రిఫ్రెష్' అయ్యేపనిలో పడ్డాను. నేను

**బి.నాగిరెడ్డి**

2 డిశంబర్ 1912న కడపజిల్లా పొట్టింపాడు గ్రామంలో బి. నాగిరెడ్డి జన్మించారు. 1947లో "చందమామ" అనే మాసపత్రికను ప్రారంభించారు. 14 భాషలలో ప్రచురించబడి, 1980నుండి 4 భాషలలో బ్రెయిలీ లిపిలో కూడా వెలువడింది. ఈయన 50వరకు వినోదాత్మక చిత్రా లను నిర్మించి, తెలుగు చలన చిత్ర పితామహుడుగా గౌరవించబడ్డారు. దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు (1987)పొందాడు. ఈయన 25 ఫిబ్రవరి 2004న మరణించారు.

తయారవడం పూర్తయినా ఆయన జాడే లేదు. ఒక్కొక్క గది చూసుకుంటూ వెళ్ళాను. ఆయన కన్పిస్తారేమోనని పెళ్ళికూతురిగది ఏదంటూ ఆరా తీసి అటువెళ్ళేసరికి ఓడజనుమంది అమ్మాయిల మధ్య కూర్చుని కులాసాగా కబుర్లు చెబుతున్నారు ఆయన గోపికలమధ్య కృష్ణుడిలా వెలిగిపోతూ! వాళ్ళంతా ఓయికయికలూ.. పకప కలూనూ.. మధ్యలో పెళ్ళి కూతురు కూర్చునివుంది.

వాళ్ళతో కబుర్లలో పడి నన్ను పట్టించుకోని ఆయన్ని తిట్టుకుంటూ, తప్పదనుకుంటూ మెల్లగా వాళ్ళ దగ్గరకి వెళ్ళాను. "రా..రాధా" అంటూ పిల్చారు ఆయన. వాళ్ళందరిదృష్టీనామీదకు మళ్ళింది. ''వీళ్ళందరూ మనవాళ్ళే'' అంటూ అందర్ని పరిచయంచేసారు ఆయన. ''వావ్.. మా మురళీపెళ్ళాం.. ఇంత అందంగా వుంటుందా.. అందుకేనే శాంతమ్మా నిన్ను చేసుకోనన్నాడు!" అంది ఓ అమ్మాయి "ఓ యబ్బో.. కాస్త తోలు తెల్లగా వుంటేనే అందమా.. గొప్ప అందగత్తెలే." అంటూ మూతి మూడు వంకర్లు తిప్పుతూ కోపంగా లేచి వెళ్ళిపోయింది ఆ శాంతమ్మ అనబడే అమ్మాయి. చెప్పొద్దు... మరళీపెళ్ళాం.. అన్నమాట కాస్త చిరాగ్గా అన్పించినా.. ఇంత అందంగా ఉంటుందా... అన్నమాట కాస్త గర్వంగానె అన్పించింది.. అయినా పాపం...ఆ అమ్మాయి అలా ఉడుక్కోవడం కొంచెం బాధన్పించింది.

"ఏంటి బావా.. మీ ఆవిడకి మాటలు రావా! అందుకే నన్ను చేసుకోరాబాబూ అన్నాను. విన్నావా! పాపం మూగపెళ్ళాంతో ఎలా నెగ్గుతున్నావో... ఏంటో...వ్చ్!'' అంటూ ఆట పట్టించడం మొదలుపెట్టింది మరో అమ్మాయి. "నా మాట సరె. ''విూ ఆయన్ని అసలు నోరు తెరవ నిస్తున్నావా..."అంటూ ఆయన ఎదురుదాడి చేయడం నాకూసరదాగానే అన్పించింది. ముందు కాస్తకోపం కల్గించినా! మరోప్రక్కనుండి చిన్నగా విన్పించాయి మాటలు'' పెళ్ళాంతో పెళ్ళికి'' అంటూ ఆదిక్కుగా చూసాను. కళ్ళజోడు సవరించుకుంటూ పేపరు వెనుక ముఖం దాచుకున్న ఓ. శాల్తీ కన్పించింది. ''పాపం.. ఆవిడగారి భర్తగారుకాబోలు అనుకున్నాను. 'హాయ్ బావా.. ఎంతసేపయింది వచ్చి అంటూ పలకరించింది అటుగా వచ్చిన ఓ అమ్మాయి. "అరె... కనకం. నువ్వా! అబ్బో చాలా పెద్దదానివైపోయావు. ఆ పొట్టిగౌన్లు.. బొందులాగులు" చీమిడిముక్కు.. పిలకజడ ఏమైపోయాయో అవన్నీ! "అన్నారాయన? ఒక్కసారిగా నవ్వులతో మారుమ్రోగి పోయింది ఆగది. "ఫో బావా!" నువ్వెపుడూ ఇంతే " అంటూ సిగ్గుపడిపోయింది ఆ అమ్మాయి.

"అసలు నేనున్నాననే భయమన్నా లేకుండా.. ఎలా జోకులేస్తూ మాట్లాడు తున్నారో! ఎంత మరదళ్ళయితేమాత్రం అంత బరితెగింపా! అను కుంటూ "ఏమండీ.. మీరు కాస్తఫ్రెష్ అయితే వెళ్ళి భోజనం చేద్దాం" అన్నాను. మెల్లగా. "సరే నడు." అంటూ లేవబోయారు ఆయన."ఏంటిబావా. మీఆవిడ మరీ పల్లెటూరిదాన్లా..ఎవరితోనూ సోషల్‌గామూవ్ అవదా...ఏం!" ఎవరో అన్నారు వాళ్ళలో.. ఉరిమినట్టు చూసాను ఆవంక "అబ్బో... అదంతా కోపమే" అంది వాళ్ళలో ఒకమ్మాయి.." ఆ కోపంకాక మరేమిటి. వాళ్ళాయన్తో మనం యిలా మాట్లాడుతుంటే" మరెవరో అంటే ఒక్కసారిగా అందరూ నవ్వేశారు.

"అబ్బె అదేంలేదర్రా! కొంచెం క్రొత్తకదా! 'ఏదో సర్దిచెప్పబోయారు ఆయన "సర్లే" నడవండి. తీవ్రంగా అనేసి గబగబా బయటకు నడిచాను. నావెనకనే

**బాబూ రాజేంద్ర ప్రసాద్**

3 డిశంబర్ 1884న బీహార్‌లో జన్మించారు. 'మాస్టర్ఆఫ్ లాస్' పూర్తిచేసి కలకత్తా,పాట్నా హైకోర్టుల్లోను లాయర్‌గా ప్రాక్టీస్ చేశారు. 1946 సెప్టెంబర్‌లో నెహ్రూ నాయకత్వంలో ఏర్పాటు అయిన ప్రభుత్వంలో వ్యవసాయ శాఖామంత్రిగా నియమితు లయ్యారు.మన దేశానికి మొదటి రాష్ట్రపతిగా 26-1-1950 నుండి 13-5-62వరకు ఆపదవిలో ఉన్నారు. భారత రత్న (1961) పురస్కారాన్ని అందుకున్నారు.

వచ్చారు ఆయన. "ఇక మురళీ బావ పని గో..హిందా!" అన్నారెవరో వెనకనుంచి మరో సారి నవ్వులువెల్లువయ్యాయి. గబగబా రూంలోకి వచ్చి సూట్‌కేస్‌లోనుండి టవల్, లుంగీ తీసి ఆయన మీదికి విసిరానుఆయునేదో చెప్పబోతుంటే విన్పించుకోకుండా "ముందువెళ్ళి స్నానంకానివ్వండి" అన్నాను. వచ్చేసరికి నైట్‌డ్రస్ తీసి బయట వుంచాను.తయారై వెళదామా.." అన్నారు. "ఆ..వెళదాం" అన్నాను కోపంగా "అదికాదు రాధా నువ్వు మరీ అంత కోపంగా ఉంటే ఎలాగమ్మా"ఏదో చెప్పబోయారు."అయినా ....ఏమిటండీ. వచ్చినదగ్గరనుండీ చూస్తున్నాను మురళీ పెళ్ళాం మురళీ పెళ్ళాం అంటారు.నాకు ఏం పేరు లేదా!పరాయిమొగాడు అని లేకుండా ఏమిటా మోటు సరసాలు. ఛి..ఛీ నాకు ఏం నచ్చలేదు.మీరు కూడా వాళ్ళతో కలిసిపోయి రెచ్చిపోవడం అస్సలు బాగాలేదు"....దులుపేస్తుంటే మౌనంగా ఉండిపోయారాయన.ఆయన ముఖం చూస్తే నాకే జాలనిపించింది."సారీ అండీ పదండి వెళ్దాం" అన్నాను ఆయన చెయ్యిపట్టుకొని.రెండడుగులు వేసామో లేదో వెనకనుంచి విన్పించింది. "పెళ్ళాంతో పెళ్ళికి.." అంటూ ఎవరిదోకంఠస్వరం వెనక్కి తిరిగి చూశాను.ఎవరో పెద్దాయన మంచం మీద పడుకొని ఉన్నారు.

ఇద్దరం కలిసి భోజనాలు పెడ్తున్న చోటుకి వెళ్ళాం. పెళ్ళివారి భోజనాలు అయినట్టు న్నాయి. అయినా ఇంకా హడావిడి తగ్గలేదు. ఆయన ముందు వెళ్ళితనో కుర్చీలో కూర్చుని నాకోసం మరొకటి ఉంచారు. మరో రెండడుగులు వేస్తే ఆ కుర్చీలో కూర్చునేదాన్నే. ఇంతలో 'ఏరా మురళీ ఎక్క డుంటు న్నావు. ఎప్పుడో చూశాను. అంటూ ఆయన ప్రక్కనున్న కుర్చీని ఆక్రమించారొకాయన. "ఆ..రా మావయ్యా..." అంటూ మర్యాద కోసం ఆహ్వానించినా "ఏం చెయ్యన్రా మరీ." అంటున్నట్టు బేలగా చూశారాయన నావంక "ఏం చేస్తాం.." అన్నట్లు ముఖం చిట్లించుకొని వేరే కుర్చీ వెతికే ప్రయత్నంలో పడ్డాను. "రావే అమ్మాయ్ నువ్వు మా మురళిగాడి పెళ్ళానివి కదూ రా.. అక్కడ ఖాళీ వున్నట్టుంది. అలా కూర్చుందాం" అంటూ నవ్వుతూ పిలిచారు ఇద్దరు పెద్దముత్తయిదువలు. వాళ్ళెవరోనాకు తెలీదు. అసలే ఆయన ప్రక్కన చోటు దొరకలేదని ఉడుక్కుంటున్న నాకు వాళ్ళ మాటలు మరింత ఉక్రోషాన్ని కల్గించాయి. "మీరు కూర్చోండి పెద్దమ్మగారూ నేను కాసేపాగి తింటాను". అంటూ పక్కకి వెళ్ళిపోయాను ఆకలి వేస్తున్నాసరె. పాపం... ఆయనేం తిన్నారో...ఏమో! దృష్టంతా నాపైనే వుంది ఆ పంక్తిపూర్తయిన తర్వాత ఆయన బలవంతంమీద ఏదోకాస్త తిన్నానన్పించి లేచాను. పెళ్ళిఎప్పుడో తెల్లారగట్లకదా. ఈలోపు కాస్తనడుంవాలుస్తాను" అంటూ అక్కణ్ణుంచి లోపలికి వెళ్ళిపోయాను.

మంగళవాయిద్యాల మోతకు మెలకువ వచ్చింది. మెల్లగా కళ్ళు విప్పాను. ఎవరికివాళ్ళు తయారవడంలో హడావిడిపడుతున్నారు. నేను లేచి ఆయన కోసంచూసాను. ఆచుట్టుప్రక్కలెక్కడా కన్పించలేదు.గబగబా ముస్తాబు పూర్తిచేసుకొని ఆయన కోసం వెతుకులాట ప్రారంభించాను. ఇదేంయిల్లో. ఎన్నిగదులున్నా యోలెక్కేతేలడంలేదు. ఆఖరికి పెళ్ళికూతురిగదిలో కన్పించారా యన. పెళ్ళయిన .....పెళ్ళికాని మరదళ్ళ మధ్య సరస సల్లాపా లలో తేలియా డుతు న్నారు. ఆప్రక్కనే పెళ్ళికూతురికి అలంకరణ చేస్తున్నారుముత్తయి దువలు.ఆయన వాలకంచూసిన నాకు ఒళ్ళుమండింది. "హు" అను కుంటూవెనుదిరిగాను. "హేయ్! రాధా ఏమిటలా వెళ్ళిపోతావు." అంటూదగ్గరకు వచ్చారు. కొరకొరా చూసాను

**వాల్ట్‌డిస్నీ**

4 డిశంబర్1901న వాల్ట్ డిస్నీ అమెరికాలో జన్మించారు. మొదట గ్రీటింగ్స్ పెయింటర్‌గా, కార్టూనిస్టుగా పేరు పొందారు. కామిక్ పుస్తకాలకు వేసిన బొమ్మలద్వారా బాలల ఆరాధ్య దైవమయ్యారు. డిస్నీ లాండ్‌పేరుతో అమెరికాలో రెండు సంస్థలు స్థాపించారు. "మిక్కీమౌస్, డోనాల్డ్ డక్" లాంటి అద్భుత పాత్రల సృష్టికర్త. ఈయన కార్టూన్ చిత్రాలు ప్రపంచ వ్యాప్తంగా అందరి ఆధరాభిమానాలనుపొందాయి. ఈయన 15డిశంబర్ 1966న మరణించారు.

ఆయన వంక "సారీ రాధా! నీకు బాగా నిద్రపట్టిందని 'డిస్టబ్' చేయడం యిష్టంలేక నేను తయారైవచ్చేసాను' అంటూ సంజాయిషీలు మొదలు పెట్టారు. అయినా నేనేమీ మాట్లాడకుండా బయటకు వెళ్ళబోయాను. "ప్లీజ్ రాధా.. సారీచెప్తున్నానుకదా. అందరూకావాల్సినవాళ్ళే. మనవాళ్ళె వాళ్ళు మాట్లాడు తుంటే ఎలా వదలి వచ్చేయను చెప్పు. నీకు ఎవరూ తెలియక పోవడం బాగా బోరుకొడ్తుం దనుకో. అలాగని నీతో.... కూడా తిరిగితే "మురళీపెళ్ళాం మొగుణ్ణి బాగానే కొంగుకి కట్టేసుకుంది" అని నిన్ను రకరకాలుగా ఆట పట్టించేస్తారు. అదేం బాగుంటుంది చెప్పు. సరే! ఇంకనిన్ను ఒంటరిగా వదలను. సరేనా? పద అలా కళ్యాణమండపం దగ్గరికి వెళదాం"అంటూ బయటకు నడిచారు ఆయన.

**ఘంటసాల జయంతి**

4 డిశంబర్1922న కృష్ణాజిల్లాలో ఘంటసాల వెంకటేశ్వరరావు జన్మించారు. విజయనగరంలో సంగీతం అభ్యశించారు. 1944లో చలన చిత్ర పరిశ్రమలో చేరారు. పదివేలకు పైగా సినీమా పాటలు కొన్ని వందల ప్రైవేటు గీతాలు పాడారు. అనేక చలన చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని 18నెలలు జైలు శిక్షఅనుభవించారు. 'సొంత ఊరు', 'పరోపకారం', 'భక్తరఘునాథ' మొదలైన చిత్రాలు నిర్మించారు. 11ఫిబ్రవరి 1974లో మరణించారు.

వరుడి చేత ఏవో పూజలు చేయిస్తున్నారు. పురోహితుల ఆహుతులయిన బంధువులు, స్నేహితులు కబుర్లతో కాలక్షేపం చేస్తున్నారు. సరే.. ఇక పెత్తనాలు, అజమాయిషీలు చేసేవాళ్ళ హడావిడి సరేసరి! పట్టు చీరెల గరగరలు... లంగా ఓణీల రెపరెపలు.. చూడీదార్లు... పంజాబీలమిలమిల లు... పెద్దవాళ్ళ అభిమానపు పలకరింపులు... చిన్న వాళ్ళ గౌరవంతోకూడిన సమాధానాలు... సమవయస్కుల వేళాకోళాలు.. వెక్కిరింతలు, వయసులోవున్న.. వరుసైన వాళ్ళ సరస సల్లాప సంభాషణలు ... కళ్యాణ మండపం కళ కళలాడిపోతోంది. మేమూ రెండు కుర్చీలు చూసుకొని కూర్చున్నాం అలాకూర్చున్నామో లేదో... ఎవరో వచ్చి "ఓరేయ్ మురళీ.. బాబాయ్ పిలుస్తున్నాడురా! విడిదిలో వ్యవహారాలేవో చూడాలిట.. అంటూచెప్పే సరికి బేలగాచూ శారు నావంక అలా చూస్తుంటే ఫక్కునన వ్వాలన్పించినా.. బలవంతంగా ఆపుకొని కాస్త కోపంగానే వెళ్ళండి. చేసేదేముంది.." అన్నాను అంతే చెంగు చెంగున గెంతుకుంటూ లేడిపిల్లలా వెళ్ళిపోయారు.

మళ్ళీ వంటరిగా... కూర్చోక తప్పలేదు. ఎవరో రావడం. "మురళీపెళ్ళానివి కదూ..." అంటూ ఏవోనాలుగు మాటలు చెప్పడం వెళ్ళడం. నాలో మరింత అసహ్యాన్ని.. విసుగునీ పెంచడం! "ఎప్పుడు పెళ్ళి తంతులు ముగుస్తాయా.. బయల్దేరి వెళ్ళిపోదామా" అని ముళ్ళమీద కూర్చున్నట్లు గడుపుతుంటే ఆయన మాత్రం పెళ్ళిపనుల్లో బాగామునిగి పోయి "వాళ్ళవాళ్ళందరితోనూ కల్సిపోయి కబుర్లతో నవ్వులతో బాగానే ఎంజాయి చేశారు.

అప్పుడనగావెళ్ళినాయన బహుమతుల సమయానికి వచ్చారు.

"రాధా మనం తెచ్చిన గిఫ్ట్ ఏది" అంటూ. నా ఒళ్ళో వున్న గిఫ్ట్ పాకెట్‌ని ఆయన చేతుల్లో పెట్టాను" నువ్వూరా రాధా.." అన్నారు. "ఏమీ అక్కర్లేదు. మీచెల్లిలికి మీరిచ్చి రండి" అన్నాను ముఖం తిప్పుకుంటూ బ్రతిమాలినా. .కాదనడంతో ఆయన ఒక్కరే వెళ్ళారు చివరికి.

ఎడముఖం.. పెడముఖాలతో, చిరాకు పరాకులతోతెల్లారింది. ఎవరికి వాళ్ళే సర్దుకోవడాలు మొదలుపెట్టారు తిరుగు ప్రయాణాలకి. పెళ్ళికూతురు వెళ్ళిన తరువాత సాయంత్రం బయల్దేరి వద్దామనుకున్న నిర్ణయంమారిపోయి.. బలవంతాన ఆయనను బయలుదేరదీసాను. చెప్పవలసిన వాళ్ళందరికీ చెప్పి బయటకు వస్తోంటే విన్పించాయి మాటలు అదేమిటే మురళీపెళ్ళాం అలా ముఖం మాడ్చుకుంటూ! ఆ ఒంటెత్తుపోకడా అదీను. వాడెంతసరదామనిషో... వాడికిలాంటి పెళ్ళాం ఏమిటో! అని. ఇంక చెప్పేదేముంది. ఇంటికొచ్చినా ఓ వారంరోజులు వార్ డిక్లేర్‌చేసి.. అలకలు..

అనునయాలు ఆపై నెమ్మదినెమ్మదిగా యథాస్థితి-
చేరుకుంటున్నాం...

ఓరోజు... చేతిలో శుభలేఖతో ఇంట్లోకి అడుగుపెడ్తునే "రాధా....రాధా... మామేనత్త గారి అమ్మాయి పెళ్ళోయ్.." అంటూ ఏదో చెప్పబోయారాయన..." అమ్మో... మళ్ళీపెళ్ళా..... వెళ్ళకూడదు.. మొగుడితో పెళ్ళికి...పిల్లల్తో తీర్థానికి

"అదికాదు... రాను చిరుకోపంగా మొదలుపెట్టారాయన!.★ — కాకాప్రహాసనం

# చిరుమందహాసం

మనసు లేని మనిషి మీద
ఆత్మీయత లెరుగని అమ్మ స్పర్శ
ప్రశాంతంగా ఊపిరి తీసుకుంటోంది ..
ధనం వేదిక అయిన సమాజం ..
మనీ పర్సు పొదవు కొలుస్తూ ....
స్వార్థాన్ని ప్రజాసేవ పేరుతో సమర్థిస్తూ
కొత్తనాణెంలా మెరిసిపోతోంది ...
ముష్టాన్న భోజనం మనిషిని తినేసి ..
బంగారానికి పేద్దపీట వేసింది ...
అహంకారంతో ఆత్మీయతల్ని తరిగేసి
మనిషి ఆకారంతో అల్పాహారం
చేసుకుంటున్నారు
పత్రికలు కాగితాలకు బదులు
కొత్త నోట్లను పుస్తకాలుగా చేసి ..
సాహిత్యంలోని సునిశితత్వాన్ని
సూదులతో పొడుస్తూ ...
చిత్రహింసల మాల కడుతున్నారు .
మనలోనిస్వార్థానికిజడుసుకున్న
పావురంఈజీవితం
ఒక్క చిరునవ్వకే కన్నీరు ప్రవహిస్తున్నట్లు
మనసంతా ప్రేమ ప్రవాహం ...
ఆవేశంతో గోళాలు బద్దలవుతున్నట్లు
శరీరం ఆవరిస్తున్న వృద్ధాప్యం ..
కరన్సీ కాటుబడ్డ మనిషికి ....
ఆత్మీయత అనురాగం అనే ఏమందూ
పనిచేయదు
నేను ఎటూ తేల్చుకోలేని నీడలాంటిదాన్ని
జన్మ ఎత్తి భూమిపై పడ్డప్పుడే
నాజాతకమంతా
అందరి చేతుల్లోనూ హత్య చేయబడిందనే
అనుభవం బందాల్ని తెంచేస్తోంది ...
నా నేస్తం ....
వంటగదిలో నిలబడి
వచ్చే కన్నీటిని ఆపుకుంటూ
ఎంత సేపటికి ఉడకని అన్నాన్ని
చూస్తున్న నన్నుచూసి ...
దురదృష్టం విరగబడి నవ్వుతున్నప్పుడు
నాజీవితం పై ఇంతటి
అవగాహన ఏర్పడిందేమో అనేది
నిజంగా చిరుమందహాసం

– శైలజా మిత్ర.

**విజ్ఞప్తి**

చినుకు సాహిత్య మాస పత్రిక మీ ప్రాంతంలో లభ్యంకాకున్నా, చినుకు పత్రికకు ఏజెంట్ గా, ఎడ్వర్‌టైజ్‌మెంట్ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్‌గా ఉండాలనుకున్నా ఆకర్షణీయ కమీషన్‌తోపాటు ఇతర అలవెన్స్‌లను కూడా చినుకు సాహిత్య మాసపత్రిక మీకందిస్తుంది. ఉత్సాహవంతులు సంప్రదించగలరు.